క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



కమ్మర్‌పల్లి: మండల కేంద్రానికి చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు బుచ్చి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, సింగిరెడ్డి శేఖర్, సల్లూరి గణేశ్‌గౌడ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీలో 55 శాతం మార్కులతో బీసీలు, ఎస్సీ, ఎస్టీలు 50 మార్కులతో ఉతీర్ణులైన వారు అర్హులన్నారు. ఈ నెల 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శోభాయాత్ర రహదారుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో నిర్వహించే వినాయక శోభాయాత్ర కొనసాగే రహదారులను ట్రాన్స్‌కో అధికారులు డీఈ హరిచంద్, ఏడీఈ శ్రీధర్ గురువారం పరిశీలించారు. శోభాయాత్ర రోజు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట ఏఈ ఆశ్రిత రెడ్డి, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

భగవద్గీత పంపిణీ

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్‌లో గురువారం హిందూ యువసేన సభ్యులు భగవద్గీత గ్రంథాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి, యువసేన సభ్యులు మన్నాజి, ధనుంజయ్, శేఖర్, విఘ్నేశ్, గంగాధర్, దినేష్, నవీన్, అరుణ్, స్వామి, అక్షయ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువాల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మగ్గిడి గంగాధర్, పద్మావతి దంపతులు తన మనవరాళ్ల జన్మదినం సందర్భంగా రెండు బీరువాలు, ఒక ర్యాక్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జీ నారాయణ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎం రవి కుమార్, భూమేశ్వర్, తలారి రాకేశ్, ప్రమోద్, చాగంటి వినోద్, హరీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఇంటర్వ్యూలు

పెర్కిట్: ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మోడల్ స్కూల్‌లో హెడ్ కుక్, నైట్ వాచ్ ఉమెన్ స్థానాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో సాయిరాం, తహసీల్దార్ గజానన్, ఎంఈవో రాజ గంగారాం అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేశారు. అభ్యర్థుల జాబితాను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

వీధికుక్కలను అరికట్టాలి

బోధన్‌టౌన్: మున్సిపల్ పరిధిలో వీధి కుక్కలను బల్దియా అధికారులు తక్షణమే అరికట్టాలని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మోసిన్ డిమాండ్ చేశారు. గురువారం ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వీధి కుక్కల దాడిలో బలైన శిశువు తల్లికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు తోట సంగీత, శోభక్క, ఉష, రాణి, సంతోష్, మహమ్మద్ ఉన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రాసన

బోధన్‌టౌన్: పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన చేపట్టారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, హాజీరా బేగం, ఆయా కాంతాబాయి, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



బాల్కొండ: మండల కేంద్రంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను డీఎల్‌పీవో శివకృష్ణ గురువారం పరిశీలించారు. మురికి కాలువల వెంబడి దోమల నివారణ మందులను పిచికారీ చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు

బోధన్‌టౌన్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ జిల్లా కార్యదర్శి జిమ్మ షెట్టి శంకర్ గౌడ్, నియోజకవర్గ కార్యదర్శి యేశాల గంగాధర్ అన్నా రు. పట్టణంలో పార్టీ జెండాను గురువారం ఆవిష్కరించి గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దండి సాయిలు, సుంకరి లక్ష్మి, దండు రాణి, అనిత, అనుభవ లక్ష్మి, శ్రీనివాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

- అధికారుల సమీక్షలు, పర్యవేక్షణలు
- ప్రశాంతంగా జరుపుకోవాలని అధికారుల సూచన



గూండ్లచెరువును పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను ఈ నెల 17న చేపట్టే శోభాయాత్ర, నిమజ్జనంపై అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. మున్సిపల్ పరిధిలోని నాలుగు చోట్ల గూండ్ల చెరువు, పెర్కిట్, కోటార్మూర్, మామిడిపల్లి చెరువు వద్ద అధికారులు ఏర్పాట్లను ప్రారంభించారు. పట్టణంలో 3 నుంచి 20 అడుగుల వరకు వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు మండపాల నిర్వాహకులు వస్తారు. దీంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

చెరువుల వద్ద క్రేన్‌ల ఏర్పాటు

పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రెండు క్రేన్‌లు, పెర్కిట్, మామిడిపల్లి చెరువుల వద్ద ఒక్కో క్రేన్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే నిమజ్జన ప్రాంతాల్లో వెళ్లేదారి గుండా లైట్లు, చెరువు వద్ద గజ ఈతగాళ్లు, వైద్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్, పోలీసుల పర్యవేక్షణ ఉంటుంది. నిమజ్జనం ప్రారంభం నుంచి పూర్తియ్యే వరకు మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించనున్నారు.

ఏర్పాట్లు చేస్తున్నాం



మున్సిపల్ పరిధిలోని గూండ్ల చెరువు, కోటార్మూర్, పెర్కిట్, మామిడిపల్లి చెరువుల వద్ద నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేస్తున్నాం. నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నాం.

– రాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్మూర్

బందోబస్తు ఏర్పాటు చేస్తాం



నిమజ్జనం రోజు మున్సిపల్ పరిధితో పాటు పలు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు ఎలాంటి పుకార్లను నమ్మొద్దు. ఏదైన సమస్య ఉంటే పోలీసులకు సమాచారం అందించాలి.

– బస్వారెడ్డి, అడిషనల్ డీసీపీ, ఆర్మూర్

రికార్డు స్థాయిలో మెంబర్‌షిప్‌లు పూర్తి చేయాలి



మాదాపూర్‌లో మాట్లాడుతున్న గంగాని సంతోష్

ఆర్మూర్: బీజేపీ ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి రికార్డు స్థాయిలో పార్టీ మెంబర్‌షిప్‌ను పూర్తి చేయాలని పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ప్రముఖ్ గంగాని సంతోష్ సూచించారు. మాక్లూర్ మండలం మాదాపూర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతీ బూత్‌కి 200 మందిని సభ్యత్వం తీసుకొనేలా చూడాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మాక్లూర్ మండల నాయకులు పాల్గొన్నారు.



ఆర్మూర్ పట్టణంలోని రాంనగర్‌లో..

దేశం కోసం ధర్మం కోసం

ఆర్మూర్‌టౌన్: దేశం కోసం, ధర్మం కోసం ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపర్చి బీజేపీలో చేరడానికి చాలా మంది స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని ప్రముఖ న్యాయవాది లోక భూపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని రాంనగర్‌లోని 58వ బూత్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ్, జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, ద్యాగ ఉదయ్, పాల్కం వేణు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పరిశీలించిన డీఈవో



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను డీఈవో దుర్గాప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యాబోధన ఏవిధంగా ఉందో పదో తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పదోతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు డీఈవోను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే



నందిపేటలో సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నందిపేట్: మండల కేంద్రంలోని రాజనగర్ ప్రాంతంలో వైద్యసిబ్బంది గురువారం ఇంటింటా సర్వే నిర్వహించారు. హైదరాబాద్‌లో చదువుతున్న నందిపేటకు చెందిన గజ్జల సాత్విక్‌కు జ్వరం రావడంతో స్థానిక ఆస్పత్రిలో చూయించడంతో డెంగీ నిర్ధారణ అయింది. దీంతో వైద్య సిబ్బంది జీపీ సిబ్బందితో కలిసి బాధితుడి ఇంటిని పరిశీలించి చుట్టుపక్కల ఉన్న గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. మండల వైద్యాధికారి ప్రవీణ్, సీహెచ్‌వో దేవన్న, పీహెచ్‌ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సురేందర్, భాస్కర్, ఏఎన్‌ఎం వనజ, జ్యోతి, ఆశా సిబ్బంది లలిత, సుజాత, భాగ్య, లత, రాజ్యలక్ష్మి, ఉమారాణి తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలి



పెర్కిట్: కనిపెంచిన తల్లిదండ్రులను మలిదశలో జాగ్రత్తగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో రవి కుమార్ అన్నారు. కోమన్‌పల్లి గ్రామంలో గురువారం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎస్‌హెచ్‌వో హాజరై మాట్లాడారు. మండల స్థాయిలో ఉత్తమ హెచ్‌ఎంగా అవార్డు అందుకున్న కోమన్‌పల్లి పాఠశాల హెచ్‌ఎం కవితను ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజన్స్ నల్లా రాజారెడ్డి, రాజన్న, జక్క లింగారెడ్డి, నారాయణ వర్మ, నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



బోధన్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని బోధన్ మండల నోడల్ ఆఫీసర్ నాగయ్య అన్నారు. మండలంలోని ఖండ్‌గావ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధిలో హెచ్‌ఎం సంజీవ్, ఉపాధ్యాయులు బాలజీ దుర్గప్రసాద్, రేణుక, సురేఖ, విరేశ్‌బాబు, లక్ష్మి, రేఖను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అలరించిన జడకొప్పుల కోలాటం

పెర్కిట్: అంకాపూర్‌లో గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని గురువారం నిర్వహించిన జడకొప్పుల కోలాటం అలరించింది. గ్రామానికి చెందిన హిందూ సమితి, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జడకొప్పుల కోలాటాన్ని ఏర్పాటు చేశారు. కోలాటాన్ని వీక్షించడానికి ప్రజలు తరలి వచ్చారు. కార్యక్రమంలో గురడి రెడ్డి కాపు సంఘం అధ్యక్షుడు సల్ల అనంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నారాయణ రెడ్డి, వీడీసీ కోశాధికారి సల్లా మోహన్ రెడ్డి, సాగర్, కేకే భాజన్న, ఏనుగు భాస్కర్ రెడ్డి, సల్ల చిన్న బొర్రన్న, సురేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి




వర్ని: వర్ని అటవీ రేంజ్ పరిధిలో చిరుతపులుల సంచారం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గురువారం నెహ్రూనగర్ శివారులో రైతులతో అటవీశాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తే శబ్దాలు చేస్తూ వెళ్లాలని వర్ని రేంజ్ ఆఫీసర్ సంజీవ్ గౌడ్ వెల్లడించారు. బీట్ ఆఫీసర్ శివ రైతులు పాల్గొన్నారు.

ముప్కాల్ తహసీల్దార్‌గా కృష్ణ



బాల్కొండ: ముప్కాల్ మండల తహసీల్దార్‌గా సీహెచ్ కృష్ణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు విధులు నిర్వహించిన వనజ దీర్ఘ కాలిక సెలవు పై వెళ్లడంతో కొంతకాలంగా ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డీటీ శ్రీకాంత్ కొనసాగారు. కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌ను సన్మానించారు.

డొంకేశ్వర్ తహసీల్దార్‌గా..



డొంకేశ్వర్: మండల నూతన తహసీల్దార్‌గా హైమద్ హుస్సేన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై వచ్చిన ఆయనకు ఆఫీసు సిబ్బంది, మండల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇది వరకు పని చేసిన వెంకటరమణ నవీపేట్ తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఎడపల్లి: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని ఏఆర్పీకి చెందిన జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని అమూల్య ఎంపికైనట్లు హెచ్‌ఎం రమేశ్ గురువారం పేర్కొన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అండర్‌-14 ఖోఖో క్రీడల్లో అమూల్య ఉత్తమ ప్రతిభ కనబర్చిందన్నారు. అనంతరం విద్యార్థినిని పీఈటీ సౌజన్య, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న సునీల్‌రెడ్డి

బాల్కొండ: క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మండల అంతర్ పాఠశాలల క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మిసిమి హైస్కూల్‌కు చెందిన సౌమిత్, శాశ్వంత్ అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బాలి రవీందర్ తెలిపారు. ఈ నెల 14, 15వ తేదీల్లో హన్మకొండలోని జవహర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరఫున విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించింది. హెచ్‌ఎం కృష్ణచైతన్య, పీఈటీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు చేస్తే సహించం



పరామర్శిస్తున్న రవీందర్ రెడ్డి

వర్ని: కాంగ్రెస్ కార్యకర్తలపై పోచారం అనుచరులు దాడులకు పాల్పడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి వెల్లడించారు. గురువారం ఒక వర్గం దాడిలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు బీమా శంకర్‌ను రవీందర్ రెడ్డి పరామర్శించారు. పాత కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాస్ అనుచరులు దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దాడుల విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని కార్యకర్తలకు భరోసా కల్పించారు.

పంటల పరిశీలన



పసుపు పంటను పరిశీలిస్తున్న బండారి శ్రీనివాస్

పెర్కిట్: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో పసుపు పంటలను జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ బండారి శ్రీనివాస్, పసుపు పరిశోధన శాస్త్రవేత్త మహేందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు పంటకు తెగులు, దుంపకుళ్ల రోగం వచ్చే అవకాశం ఉన్నందున రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. వారి వెంట ఆర్మూర్ ఉద్యానవన శాఖ అధికారిణి సంధ్యారాణి, రైతులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం, శ్రీనివాస్, కోమటి సాయన్న, దార్ల పెద్ద ముత్తెన్న, భాను తదితరులు ఉన్నారు.

సెప్టెంబర్17ను అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పద్మ

ఆర్మూర్: సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విలీన దినంగా అధికారికంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పాశ్య పద్మ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. అంతకు ముందు సీపీఐ రాష్ట్ర నాయకుడు కంజర భూమన్న, జిల్లా కార్యదర్శి సుధాకర్, డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంతో సంబంధం లేని బీజేపీ నాయకులు హిందువులు మాత్రమే పోరాటంలో పాల్గొన్నట్లు మాట్లాడటాన్ని తప్పుబట్టారు. కులం, మతం, వర్గం అనే తేడాలు లేకుండా నిజాంను అంతమొందించాలని ఆరుట్ల కమల దేవి, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, మగ్దూమ్ మొహినొద్దీన్, షేక్ బందగీలు కమ్యూనిస్ట్ నాయకత్వం నేతృత్వంలో పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, స్వరూపరాణి, గంగన్న, రఘు, రంజిత్ నరేశ్, మంగ, మౌలానా, నవాబ్, మాదిరె లక్ష్మణ్, జిన్నా, సుమన్, నరేందర్, అలీ, సాయిలు, హలీమ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
- స్క్రీన్-2 – ఎఆర్‌ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
- స్క్రీన్-3 – మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
- స్క్రీన్-4 – సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఫిషియన్) నిజామాబాద్

- స్క్రీన్-1 35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
- స్క్రీన్-2 గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
- స్క్రీన్-3 గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
- స్క్రీన్-2 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
- స్క్రీన్-3 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
- స్క్రీన్ -4 స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40

- లలితామహల్ సరిపోదా శనివారం(తెలుగు)
- దేవి ది గోట్(తెలుగు)
- నటరాజ్ గబ్బర్‌సింగ్(తెలుగు)
- విజయ్ చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

పూజలు.. అన్నదానాలు



వరల్డ్ యూత్ మండపం వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు



ముప్కాల్: వేంపల్లిలో ..

ఆర్మూర్‌టౌన్/ బాల్కొండ/ వేల్పూర్/ కమ్మర్‌పల్లి/ రెంజల్/ వర్ని(చందూర్): ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్‌లో ఉన్న వరల్డ్ యూత్ గణేశ్ మండలి సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. గోల్‌బంగ్లా వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని పలు యువజన సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. వేల్పూర్ మండల కేంద్రంలో గాంధీయూత్, శివగౌరి రజకసంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని వినాయక మండపాల వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు, యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలి, సాటాపూర్, కూనేపల్లి గ్రామాల్లో గణేశ్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రెంజల్‌లోని సరస్వతినగర్‌లో యజ్ఞం నిర్వహించారు. చందూరు మండలంలో ఉన్న అన్ని గణేశ్ మండపాలకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ సహకారంతో లడ్డు ప్రసాదాన్ని పార్టీ నాయకులు అందజేశారు. రుద్రూర్ మండలం చిక్కడపల్లి, పొతంగల్ మండలం హంగర్గలో గణేశ్ నిమజ్జన శోభాయాత్రను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలో ఇందూరు గణేశ్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



వేల్పూర్: గాంధీ యూత్ ఆధ్వర్యంలో..



కమ్మర్‌పల్లి: గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో..



రెంజల్: తాడ్‌బిలోలిలో..



రుద్రూర్: చిక్కడపల్లిలో నిమజ్జనం చేస్తున్న సభ్యులు